# "మీకళ్లు నా భార్యమీద పడ్డాయంటే..."

తార్కికుడు

నాలుగ్గంట లయింది. శాలువు పైకి తియ్యాలన్నంత చలి ప్రారంభించిందప్పుడే.

వూళ్లో కల్లా అది వొక్కటే మేడ. వీధిలో పూడలు తిన్నివున్న మఱ్ఱిచెట్టు దాని ప్రాచీనతకి మోతుబరీసాక్షిగా వుంది. చాలా కాలం నుంచి సంస్కారం యెరక్కపోవడంచేత అక్కడక్కడ శైథిల్యం పొందుతూ వుందది.

గుమ్మం యెక్కేటప్పటికి కవులుపిట్టల కోలాహలం వినపడింది. లోపల అడుగు పెట్టేటప్పటికి ముఖపరిచయం వున్న పెద్దకాపా "దొరగారు కాఫీ పుచ్చుకుంటున్నా"రని చెబుతూ కంబాళేసి చక్కాపోయాడు.

హాలునిండా కుర్చీలున్నాయి కనకనూ, నుంచుంటే "కూచో" మని కాని, కూచుంటే "లే"మని కాని అనే వారెవరూ లేకపోవడంచేతనూ నాకు నేనే సాహసించి వొక కుర్చీలో కూచున్నాను.

పూర్తిగా వొక్క గంట గడిచింది. వచ్చిన పని అయితే—అథవా, దర్శనమేనా అయితే నేను మళ్లీ రెండు మైళ్లు వెళ్లాలి.

ఇంతలో పెద్ద కాపా మళ్లీవచ్చి "దొరగారు వస్తున్నా"రన్నాడు. "నేను వచ్చినట్లు చెప్పేవా?" అంటే "లేదన్నాడు." ఏమంటే "మీరు చెప్ప మన్నారా?" అన్నాడు.

నెపం నామీదే పడింది. అయినా నే నాశ్చర్యపడలేదు. ఏమీ కూడా పడలేదు.

దొరగారు కిందికి వచ్చేరు. కూడా అయిదారుగురు మిత్రు లున్నారు. మామూలు మర్యాదలు జరిగేయి. అంతా తలో కుర్చీలోనూ కూచున్నాం.

అదివరకే జరుగుతోంది కాబోలు గోషాని గురించి చర్చ. కింద కూడా మళ్లీ మొదలయింది.

"మీరు బ్రహ్మసామాజికులు. మీ మతమే వేరూ. కనక మీరు మమ్మల్ని విమర్శించడం మంచిది కాదు. శాస్త్రులుగారి నడగం డేమంటారో?" అన్నారు దొరగారు వక నోర్ని పెద్దమనిషికి చూపిస్తూనూ.

"దీనికి మతంతో సమ్మంధం లేదు. స్త్రీలకి వుండే సాధారణాధికారా (హక్కు) లన్న అన్నీ మతాలలోనూ వొక్క విధంగానే వుంటాయి. మతం సంగతి యెత్తుతున్నా మీ మతంలో అయినా అన్ని వర్ణాల వారికీ వుందా యీ ఆచారం?" అన్నారు బ్రహ్మసామాజికమిత్రులు.

"మా ముహమ్మదీయుల్లో—"అని మొదలుపెట్టే డొక పెద్దమనిషి. అంతవరకూ ఆయన మాహమ్మదీయు డని నాకు తోచలేదు. రూపురేఖల్లో ఆలక్షణాలు ఏమీ లేవు.

"మాముహమ్మదీయుల్లో యిది యెప్పుడూ వుంది. మా మతంలో స్త్రీలు తమ శరీరాన్ని తాముకూడా చూసుకోగూడదని నిషేధం వుంది" అన్నారు మాహమ్మదీయమిత్రులు.

"శరీరాన్ని చూడడం కాదిక్కడ విషయం. అవసర మైనప్పుడు యే ఆచ్ఛాదనమూ—అంటే బురకాలూ, మేలిముసుగులూ—ఇలాంటి వేవీ లేకుండా స్త్రీ వీధిలోకి—పలుగురిలోకీ రావడంవల్ల అభిజాత్యానికి గాని, మర్యాదకి గాని, శీలానికి గాని భంగం కలగదు. గోషా లేకపోవడంవల్ల యితరస్త్రీలు చెడిపోతున్నారా?" అని టోకాయించి అడిగేరు బ్రాహ్మలు.

"గోషాలేకపోవడంవల్ల ఇతరస్త్రీలు చెడిపోతున్నారా? అంటే దానికి జవాబు చెప్పవలసిన పూచీ నాకు లేదు; గాని స్త్రీల శీలరక్షణకి గోషా అవసరం. ఈసిద్ధాంతాని కిక తిరుగు లేదు"అని దొరగారు ఝూడించి చెప్పేరు.

"స్త్రీని పురుషుడిలా అనుమానించడంలో నీతిలేదు. స్త్రీని గురించి పురుషుడెంత వాక్సంయమం వహిస్తే అంత మంచిది" అన్నాను నేను.

ఎవరూ ఏమీ మాట్లాడలేదు. నామాటలికి వ్యాఖ్యానం అవసరమని తోచింది నాకు.

"అసలీ చర్చలోనే స్వారస్యం లేదు. గోషా స్త్రీలకి చెందిన పురుషులు అది మాకులాచారం అని పూరుకుంటే తగవు తెగ్గిపోతుంది. వివరాలు తవ్వడం మంచిది కాదు. ఏమంటే? స్త్రీ వీధిలోకి వస్తే వే—"

"అసలు శీలనైశిత్యం అంటే యేమిటో మీకు బోధపడలే దన్నమాట"

"బోధపరచండి"

"నాభార్య వీధిలో వెడుతూ వుంటుంది. మీ రామె కేసి చూస్తారు. మీ చూపుల్లో దురుద్దేశం వుండకపోవచ్చు. ఏభావమూ కూడా లేకపోవచ్చు. అయినా మీ కళ్లు నా భార్యమీద పడ్డాయంటే నా మానాభిమానాలు గంగలో కలిశా యన్నమాటే"

ఇదీ సంగతి. పరపురుషుని కళ్లబడితే స్త్రీ చ్యుతశీల అయిపోతుంది.

పురుషుని హృదయదౌర్బల్యాని కింతకంటే నిదర్శనం అక్కర లేదు. స్త్రీని గురించి పురుషుని కుండే నికృష్టాభిప్రాయాల కిది మేరువుప్రాస.

పురుషుని శీలంకంటే స్త్రీశీలం చాలా నిశితం అయింది. వెనకటికి మనవాళ్లు స్త్రీల శీలాన్ని గురించి అతి జాగ్రత్తగా రక్షణోపాయా లేర్పరిచా రంటే అది సంఘంలో స్త్రీకిగల ప్రాముఖ్యానికి నిదర్శనం; గాని యిదేమిటి? ఇది నడమంత్రం. ఇది స్త్రీయొక్క ఔత్కృష్ట్యాన్ని—అథవా, వైశిష్ట్యాన్ని గుర్తించిన సిద్ధాంతం కాదు.

వొక అబద్ధాన్ని కప్పుకోవా లంటే నూరు అబద్ధా లాడాలి. అలాగే స్త్రీజాతికి—సంఘసభ్యతకి వేరుపురుగైన గోషాని సమర్థించా లంటే యిలాంటి అసభ్యసిద్ధాంతా లెన్నేనా చూపించాలి.

ఇంతకీ స్త్రీ తన శీలాన్ని కాపాడుకోవా లంటే అది ఆమె యిచ్ఛలోనే వుంది. పురుషుని వక్రోపాయాలలో లేదు.

మానవతి కాని స్త్రీ గోషాలో బంధింపబడివుండిన్నీ అక్రమసుఖాలు పొందగలదు. గోషాస్త్రీలలో కొందరు శీలాన్ని చెరుచుకున్నందుకు కోర్టురికార్డులో మంచి నిదర్శనా లున్నాయి.

గోషా శాస్త్రీయం కాదు. మతాచారం కాదు. సార్వజనికం కాదు. ధారావాహికం కాదు. కొద్ది తరాలనుంచి మాత్రమే కొన్ని కులాల్లో మాత్రమే వుంది.

గోషా, స్త్రీల పరపురుషేచ్ఛకి ప్రతిబంధకం కాలేకపోవడం అలా వుండగా ఆకులాల పురుషులలో కొందరికి కాంతావ్యామోహం ఉత్తరంగితం కావడానికి బాగా వుపకరిస్తోంది.

పురుషునికి కంటే స్త్రీలకి కామం యెనిమిది రెట్లెక్కు వంటే వొప్పుకుంటాను; గాని సంయమం పదహారు రెట్లెక్కువ.

పశుకృత్యంలో పురుషునికి కంటే స్త్రీకి చోరవతక్కువ. పలుప్రపిశాచం పురుషుని మొగంమీద చిందులుతొక్కినంతతొరగా స్త్రీ ముఖంమీద అంకితం కాదు.

నీతినియమాలకి స్త్రీ కట్టుబడి వున్నంత దృఢంగా పురుషుడు కట్టుబడి వుండలేడు.

పురుషుడు సంఘానికి జడుస్తూ, నీతికి జంకుతూ, నియమానికి లొంగుతూ, ధర్మానికి [illegible], సభ్యతకి ద్రోహి, లజ్జకి దూరమూ కాకుండా వుంటే స్త్రీ దేవిగా వుంటుంది.

శరీరం అమ్ముకునే వేశ్యగూడా "ఏ మమ్మా" అంటే "ఏం నాయనా?" అంటుంది.

ఈశతాబ్దిలో గూడా మనలో ఈ ఆచారం కలవారిలో మార్పేమీ కలిగినట్లు లేదు. ఇంగ్లీషు కూడా వారి కళ్లకి వెలుగు కలిగించలేకపోయింది.

ఇప్పుడు మనలో స్త్రీలను గురించి ధర్మానుగత మైన అభిమానంకంటే ప్రలోభబహుళ మైన పటవ ఎక్కువగా వుంది.

ఇది పోవాలి. ఇది వున్నంత కాలమూ మనకి సభ్యత లేదు.

## మల్లిక

యడవిల్లి రామమూర్తిగారు

ప్రణయవికసితహృదయమార్గమ్మునందు
నిరుపమవినూత్న భావచంద్రికలువిరియ
దళముదళమున నగవుసొంపులునటింప
విమలముఖసీమ మోదబాష్పములుపొడమ
నలరుమల్లిక మత్ప్రియురాలుపోలె.
బాష్పముల భావసంపదచెలంగు
తలపుతెరలోనఁ బ్రణయసుందరినటించు
బండువెన్నెల తెరలోనఁ బ్రకృతితోచు
లేజివురుకావి తెరను మల్లికహసించు.
తరళరదనాలఁదూగు కొందళ్కుతోడ
బెదవిదులకించు చిరునవ్వు వెలుఁగుతోడ
ప్రణయినీముఖకాంతిసౌభాగ్యమట్లు
బాష్పములలోని మౌక్తికప్రభలతోడ
వెలఁదివెన్నెలఁ దోలకాషు వెలుఁగుతోడ
మల్లికాశుభ్రకాంతులు మల్లడించె.
కోమలములైన చిరువ్రేలికొనలమీటి
చిందువిరహిణి కన్నీటిచినుకులచటఁ
గరముపెంపొందు పల్లవాగ్రములుమీటి
చిందుమల్లిక క్రొమ్మంచుచినుకులిచట.
పిల్లతెమ్మరఁగదలి యీమల్లెపూవు
తడవతడవకుఁ గమ్మనెత్తావిఁజల్కు
ప్రణయతాపాన వడవడవడకియడరి
వేడియూర్పులుపుచ్చెడు వెలదిపోలె.
అగ్గలమ్మగువిరహమ్ము నాపలేక
సిగ్గుచే మోము పయ్యెదచెఱఁగులోన
డాఁచికన్నీరువిడచు మిటారిపోల
కావిచివురాకులోన మొగమ్ముడాఁచి
మంచుబొట్టులురాల్చు నీమల్లెపూవు.

* * *

మధురహృదయమ్ము రెంటసామ్యమ్ముగాదె?
వెఱ్ఱిమల్లియ తనయంత విరిసిమురిసి
కడలఁగ్రొవ్వాడి వలపులఁగడలుకొలిపి
మృదులహృదయము ప్రియునకర్పించురీతి
మోముపిరియంగఁ దనయంతముద్దరాలు
కడకక్రొవ్వాడి వలపుచక్కఁగరచించి
మృదులహృదయము ప్రియునకర్పించుగాదె.
తీర్చిదిద్దని నాదుహృత్సీమఁజొచ్చి
యచటనేమూలనో కేగి యడఁగిపోవు
ప్రేయసీప్రేమసందేశవీచులట్లు
గాటముగనల్లికొన్న యీకాననమున
నెచటనోవిచిత్రుటిలోన నిగిరిపోవు
మల్లికావాసనల మందమారుతములు.

379